## డేటా సైన్స్ రంగంలో అవకాశాలు ఎక్కువ



ప్రొద్దుటూరు అక్టోబర్ 8, ప్రభాతవార్త

డేటా సైన్స్ రంగంలో ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకు ప్రస్తుత ఐటి రంగంలో విపరీతమైన డిమాండ్ ఉందనీ కడప నగరంలోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ అధిపతి ప్రొఫెసర్ మధుసూధన్ రావు తెలిపారు. డేటా అనాలిసిస్,క్లీనింగ్, స్టోరేజ్, సెక్యూరిటీ అనే రంగాలలో అభ్యర్థులకు విపరీతమైన డిమాండ్ ఉందని ఆయన తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు జరిగిన అవగాహన సదస్సులో ఆయన ఈ విష యాలు తెలిపారు. తమ కళాశాలలో ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్‌కు సంబంధించిన విషయాలపై తమ ప్రిన్సిపాల్, ఇంకొక ప్రొఫెసర్ కృష్ణ ఈ సబ్జెక్ట్స్‌లో నిష్ణాతులు అని ఆయనాక్టెలిపారు. ఈ కోర్సెస్ చేసిన వారికి వివిధ కంపెనీలలో ఉత్తమ జీతాలతో ఉద్యోగాలు ఇప్పించగలమని ఆయన అన్నారు.

## ఘనంగా జరిగిన నాతీయా ముషాయర

కడప ఏడురోడ్లు, అక్టోబరు 8, ప్రభాతవార్త:



నగరంలోని ఖిలా మస్జిద్ దగ్గర ఉన్న పీఠాధిపతి స్వగృహంలో పవిత్ర మైన మిలాదున్నబీ మాసోత్సవాలను పురస్కరించుకొని ఆస్థాన ఏ షహమీ రియా దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా హుసేని బాషా షామీరి ఆధ్వర్యంలో ఘనంగా నాతీయ ముషాయర కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి నాతీయా ముషా యరాలో పాల్గొన్న కవులను అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖులు ప్రొఫెసర్ ఖాసీం అలీ ఖాన్, ఎస్.కె.నసీరుద్దీన్, నజీర్ అహ్మద్, ప్రముఖ కవులు కాన్పూర్ నుంచి జహీర్ కాన్పూరి, గుర్రంకొండ నుంచి మాహీర్ జమాలీ, డా.సత్తార్ సాహి ర్, మహమూద్ షాహీద్, అతావుల్లా అక్తర్, సయ్యద్ ఇస్మాయిల్, యూనుస్, తయ్యుబ్, సర్దార్ సాహిల్,మగ్బుల్ అహ్మద్, అన్వర్‌హాదీ, ఖదీర్ ఫర్వేజ్, సయ్యద్ ఖాన్, మహబూబ్‌ఖాన్, యూసుఫ్, డా.అస్గర్ అలీ పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌ల అరెస్టు తగదు

బద్వేలు, అక్టోబరు 08 ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే గ్రామ పంచాయతీలకు బదిలీ చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారుల వద్దకు వెళ్ళిన సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం తగదని సీఐటియు కడప జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, నాగేంద్ర బాబు తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల నిధులను మళ్ళించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు కేటాయించిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.8 వేల కోట్లు సర్పంచ్‌లు పాలక వర్గ సభ్యుల అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే బదలా యించడం ఏమిటని, విద్యుత్ బకాయిల పేరుతో జమ చేసుకోవడానికి జీవోలు జారీ చేసిందని, ఫలితంగా నిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయన్నారు. రాజ్యాం గబద్ధంగా ఎన్నికైన సర్పంచ్‌లపై దౌర్జన్యం చేయడం గర్హనీయమని, కమీషనర్ కార్యాలయానికి రాకుండా ముందస్తు నోటీసులు అందజేయడం ఏమిటని ప్రశ్నిం చారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామిక వైఖరి విడనాడి పంచాయతీల నిధులు వెంటనే జమ చేయాలని, అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ సర్పంచ్‌ల ఐక్యతతో ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖాదర్ హుస్సేన్, రాజు పాల్గొన్నారు.

## అధిక రేట్లకు ఎరువులను అమ్మరాదు

గాలివీడు, అక్టోబర్ 78 ప్రభాతవార్త:

మండలంలోని ఎరువుల దుకాణా దారులు ఎవరైనా ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఎక్కువ రేట్లకు అమ్మితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు షాపును సీజ్ చేస్తా మని కడపకు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఉమా మహేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధి కారులు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మహమ్మద్ అనాజ్ ఎరువుల దుకాణం వారు యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266.50 పైసలు కాగా ఆయన రూ.300 అమ్ముతున్నాడని, రైతులకు ప్రభుత్వం నిర్ణ యించిన ధర కన్నా ఎక్కువగా యూరియాను అము ్మ తుండడాన్ని తాము ప్రత్యక్షంగా పట్టుకున్నామని అందులో ఉన్న యూరియా మొత్తాన్ని సీజ్ చేసి 6ఎ కింద కేసు నమోదు చేసి జెసి కోర్టుకు పంపామని

## బరువు...రోగాల అరువు

### - పలు జబ్బులకు ఒబేసిటి మూలం

బి.కొత్తకోట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త :



ప్రస్తుతం మనిషి తనదైనందిన జీవితంలో...వేళాపాల లేని తిండి స్పైసీ ఆహారం తీసుకోవడం విపరీతమైన పని ఒత్తిడి, ప్రశాంతత లేని జీవితం, మారుతున్న జీవనశైలితో రోగాలను అరువుతెచ్చుకొంటున్నాడు. బయట ఏది దొరికితే అది తేనిసి పొట్ట నింపుతున్నాడు. దానికితోడు శారీరక శ్రమకు దూరంగా ఉంటున్నారు. వీటి అన్నింటి ఫలితంగా అధిక బరువు పెరిగి ఆనారోగ్యం పాలవుతున్నాడు. సాంప్రదాయ వంటకాలకు తిలోదకాలిచ్చి విదేశీ రుచులకు అలవాడు పడి పెద్దలు, పిల్లలు, యువకులు అందరూ ఒబిసిటితో భాదపడుతున్నా రని డాక్టర్లు తెలిపుతున్నారు. దీంతో పలు రకాల జబ్బులకు అధికబరువే కారణమవుతోందని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ఏడుగురిలో ముగ్గురు యువకులు, ప్రతినలుగురు విద్యార్థుల్లో ఒకరు అధిక బరువు బారిన పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వారంతా బరువు తగ్గించుకోవడానికి వైద్యులను సంప్రదిస్తున్నారు. పట్టణ పరిధిలో నెలకు 30నుంచి 40 వరకు బేరియాట్రిక్ సర్జరీలు, లైపోసక్షన్ సర్జరీలు నెలకు 50వరకు జరుగుతున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు.

### పలు రకాల జబ్బులకు ఇదే కారణం :

ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 50జబ్బులకు అధిక బరువు కారణం అవుతున్నట్లు డాక్టర్లు నిర్ధారిస్తున్నారు. మధుమేహం, గుండెజబ్బులు, అధిక రక్త పోటు, స్టీప్ అప్నేయా, అర్థైటిన్, జాయింట్‌పెయిన్స్, పక్షవాతం, గాల్‌స్టోన్స్ వ్యదంధ్వ ం, ఆయాసం, కొవ్వుపెరగడం, వంటి పలు సమస్యలు ఒబేసిటితోనే వస్తున్నాయి. ఉండాల్సి న బరువు కంటే ఎక్కువగా అధిక రక్తాన్ని నెట్టాల్సిన భారం గుండెపై పడుతుందని వైద్యులు స్పష్టంగా వివరిస్తున్నారు. అధిక బరువు మోయలేక కీళ్ళు త్వరగా అరిగిపోయవడంతో నడవలేరని చెబుతున్నారు. దీంతో శారీరక శ్రమ తగ్గి బరువు పెరిగే అవకాశాలు ఎక్కువైపోతాయని డాక్టర్లు చెబుతున్నారు. పాఠశాలలకు వెళ్ళే విద్యార్థుల్లో అధిక బరువు సమస్య తీవ్రంగా ఉందని, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థుల ఎక్కడ పడితే అక్కడ విపరీతమైన తిండి తినడం వల్ల అతిగా బరువు అవుతున్నట్లు తెలిపారు. పిల్లల్లో ప్రతి నలుగురిలో ఒకరు స్థూలకాయంతో బాధపడుతున్నారని తెలిపారు.

### కౌలురైతుకు పంటలనష్ట పరిహారం

## సున్నా,బీమా గుండు సున్నా

### పట్టాదారునికే బీమాకానీ, పంటనష్టపరిహారమైన - నష్టమైన,కష్టమైన కౌలురైతుకు

ప్రొద్దుటూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త.

ప్రకృతి కన్నెర చేసినపుడుల్లా పంట లనే నమ్ముకున్న రైతుకు నష్టాలు,కష్టాలు తప్పవు,భూమిలేని కౌలురైతులు వ్యవ సాయం చేసి బ్రతుకుదామని ఎంతోఆశతో కౌలుకు పొలం తీసుకొని పంటను సాగు చేసిన వెంటనే ముందస్తు కౌలు చెల్లించి పంటను సాగు చేస్తాడు,ప్రకృతి వైపరిత్యం సంభవించినపుడు పెట్టుబడి,కౌలుతో పాటు చేసిన కష్టం నష్టపోయి ప్రభుత్వం ఆదుకోవాలని ఆశిస్తాడు అలాంటపుడు ఆదుకుందామని ప్రభుత్వం నష్ట పరిహారం,భీమా అందిచి ఆదుకోవాలని చూస్తుంది,కానీ కౌలురైతులకు చాలా మందికి మొండి చెయ్యే. భూమిలేని రైతు కౌలుకు తీసుకొని పొలం దున్ని,విత్తనం నాటి పంటసాగుచేసేది ఎవరు అనేది అంద ిరికి తెలుసు,కానీ ప్రభుత్వం అందించు ఏదీ దక్కదు కౌలుదారుడికి, అవి అన్నీ పట్టాదారుడుకే వ్యవసాయం చేయక పోయినా, పట్టాదారు పుస్తకంలో పేరు ఉంటే చాలు రైతుభరోసాకేంద్రంలోని వ్యసాయఅధికారులు పంటల నమోదు చేయునపుడు పట్టాదారుడే పంటనుసాగుచేసినట్లు నమోదు చేయటం చాలా విచిత్రం,అందేమిటని ప్రశ్నించితే కౌలుపత్రం తెమ్మట్టారు,అది చాలా మందిపట్టాదారులు ఇవ్వరు చాలా చోట్ల.కౌలుపత్రం లేదని పంటను సాగుచేసిన కౌలు రైతుకు అడ్డువస్తున్న కారణాలు,పట్టాపుస్తకం ఉంటే చాలు పొలంలో పంటను సాగుచేయక పోయినా సాగు చేసినట్లు ఎలా నమోదు చేస్తారు,దీంతోపాటు పరిహారం,భీమా అంధించటం తప్పుఅనిపించదా, ఇదీ కనిపించదా ప్రభుత్వం నకు వ్యవసాయ అధికారులకు,ప్రజాప్రతినిధులకు పట్టాపాస్‌పుస్తకం ఉంటే చాలు పంటను సాగు చేకపోయినా బ్యాం కుల్లో పంటల ఋణం, సబ్సిడిలు, విత్తనాలు, రైతు భరో సాలు, రైతు సంక్షేమ పథకాలు ఇలా కౌలురైతకు దక్కఉండా ప్రక్కదారి పడుతున్నా అన్నీ సక్రమంగా అందరి న్యాయం చేస్తున్నామని సంబరాలు చేసుంకుంటారు.

నిజంగా ఏవరైతే పంటను సాగుచేస్తే వారికే దక్కేవిధంగా చర్యలు చేపట్టాలని పలువురు కొరుకుంటున్నారు.ప్రకృతి వైపరిత్యం సంబవించి నపుడు పట్టాదారుడు కౌలు తీసుకుంటూ,పరిహారం,భీమా వంటివి కూడా అందుతుంటే వ్యవసాయంలో నష్టం వచ్చిం దంటే పొలంనుకౌలుకు ఇచ్చే పట్టారైతుకు డబుల్ ధమాకాగా ఉంటే ప్రతిసారీ వైపరిత్యాలు సంబవించాలని కోరుకో వటంలో అతిషయోక్తి ఏముంటుంది.ప్రభుత్వం దీనిపైన ఆలోచించి కొత్తనిబంధనలు ప్రవేశపెట్టి ఆదుకోవాలని కౌలు రైతులు కోరుకుంటున్నారు.

# మెసేజ్‌లతో...బురడీ...!

### - రుణం, జాబ్, గిఫ్ట్ అంటూ ఎస్‌ఎంఎస్‌లు - వివరాలు పొందుపరచాలంటూ లింక్‌లు -అమాయకులను ముంచుతున్న కేటుగాళ్ళు -నమ్మి మోసపోరాదంటూ పోలీసులు హెచ్చరికలు





పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :

అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తరు వాత ప్రతి పని షాట్‌కట్‌లో చేసుకోవడం అలవాటైంది. ము ఖ్యంగా స్మార్ట్‌పోన్ చేతిలోకి వచ్చి అపరిమిత ఇంటర్‌నెట్ సేవలు వినియోగంలోకి రావడంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిపోయింది. అన్నింటికీ ఆన్‌లైన్ సేవలనపైనే ఆధారపడుతున్నారు. అనేక రకాల సేవల గురించి ఎస్‌ఎం ఎస్‌ల రూపంలో తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటినుంచే లావాదేవీలు, బిల్లులు చెల్లిస్తున్నారు. కరోనాతో ప్రతి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంటినుండే కంప్యూటర్, ల్యాప్‌టాప్ వంటి సౌకర్యాలతో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆన్‌లైన్‌షాపింగ్ చేసినా, ఏ వస్తువు కొనుగోలు చేసినా అందుకు సంబంధించి మెసేజ్‌లు వస్తుంటాయి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం మొదలు కొని వైద్యసేవల వరకు సెల్‌ఫోన్ రీచార్జ్ నుండి డేటా యూ జింగ్ వరకు ప్రతి విషయాన్ని కంపెనీలు ఎస్‌ఎంఎస్‌ల రూపంలోనే ప్రచారం చేస్తుంటాయి. బిల్లులు సకాలంలో ఆన్‌లైన్‌లో చెల్లించడానికి ఎస్‌ఎంఎస్ సేవలు వినియోగించు కుంటున్నారు. ఏ సమయంలో ఏ బిల్లు చెల్లించాలి, ఎప్పటి లోగా చెల్లించాలి అనే ఫోన్‌కు మెసేజ్ ద్వారా వస్తుంటాయి. అది చూసిన వెంటనే మనలో చాలా మంది బిల్లులు చెల్లిస్తుంటారు. అయితే ఇలాంటి పరిస్థితులను ఆసరా చేసు కుంటున్న సైబర్ నేరగాళ్ళు అమాయకులపై తమ పంజా విసురుతున్నారు. ఇటీవల సెల్‌ఫోన్‌లకు మీము బ్యాంకు అధికారులము మీ ఏటిఎం కార్డు కాలం చెల్లింది. అందులోని వెనుకవైపున ఉన్న నెంబర్ల తెలపాలని మెసెజ్ లేదా ఫోన్ ద్వారా తెలుపుతారు. మరి కొందరు ఇన్‌కంటాక్స్ చెల్లించలే దని, మరొ కరెంటు బిల్లు కట్టలేదని దీనిని వెంటనే చెల్లించా లని లేదంటే అదనంగా చార్జీలు రూపంలో చెల్లించాల్సి ఉంటుందని ఎస్‌ఎంఎస్‌లో ఉంటుంది. దాంతోపాటు బిల్లు చెల్లించడానికి ఉపయోగించాలంటూ ఓ లింక్ వస్తుంది. సద రు వ్యక్తి లింక్ ఓపెన్ చేస్తే అందులో పేరు, ఆన్‌లైన్ బ్యాం కింగ్, వివరాలు ఎన్‌రోల్డ్ నమోదుచేయాలని ఉంటుంది. ముందు వెనుక ఆలోచించకుండా నమోదు చేయగానే లింక్ లో పూర్తి చేసిన వివరాల్నీ సైబర్ నేరగాళ్ళకు వెళ్ళిపోతుంది. మరుక్షణమే వారి ఖాతాలోనుంచి డబ్బుమాయం అవుతుంది. వెంటనే మెసేజ్ డబ్బు విత్‌డ్రాలు అయినట్లువస్తుంది.దీనిని చూసి ఆశ్చర్యపోవాల్సిందే తప్పా చేసేది ఏమీ ఉండదు. ఇలా ప్రతి ఫేక్ కంపెనీలనుంచి మెసేజ్‌లు రావడం అమాయ కులైన ప్రజలు డబ్బులు తమ బ్యాంకు ఖాతాల్లో నుంచి డబ్బులు పొగొట్టుకొని పోలీసులకు సైతం ఫిర్యాదులు చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇలాంటి మెసేజ్‌లు, వాట్సాఎలపై భద్రంగా ఉండాలని, ఎవరు కాని వారి వ్యక్తిగత ఖాతా ల నెంబర్లను తెలపరాదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# రైతులను బాధిస్తున్న సమస్యలు ఎన్నో..!

రాజంపేట అర్బన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

రాజంపేట డివిజన్ పరిధిలో రైతులు అనేక సమ స్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వమేమో రైతు భరో సా క్రింద అడుగడుగునా రైతన్నకు తోడుగా ఉంటామంటూ విత్తనాలు నాటుకునే మొదలు, పంట పండించే సమయంలో వడ్డీలేని పంట రుణాలతో పాటు పండించిన పంటకు మద్ద తు ధర స్థిరీకరణ నిధి, నష్ట పరిహారం క్రింద సహాయక నిధి, పంట నిల్వకు కోల్డ్ స్టోరేజీలు, ప్రమాదవశాత్తు, ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకునే వసతి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నట్టు ప్రభుత్వం చెపు తుంది. అయితే దశాబ్దాలుగా ఇక్కడున్న ప్రజాప్రతినిధులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో విఫ లమవుతూ వస్తున్నారు. రైతుల సమస్యలపై ప్రణాళికాబద్ ్ధం గా ఏ ప్రజాప్రతినిధి దృష్టి సారించని కారణంగానే ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ డివిజన్‌లో వాణిజ్య రైతులు, ఆయకట్టు రైతులుగా రైతులను విభజిస్తే వీరిరువురు సమ స్యల సుడిగుండంలోనే ఉన్నారు. వీరి సమస్యలు ఇప్పటివి కావు. దశాబ్దాల నుండి ఉన్నవే. అయినీ వీరి సమస్యలు ఇప్పటికి కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదంటే రైతుల పట్ల ప్రజాప్రతినిధులకున్న చిత్తశుద్ధి ఏ పాటిదో తేట తెల్లమవుతుంది. రైతులు ఎదుర్కొంటూ వస్తున్న దీర్ఘకాలిక సమస్యల్లో కొన్నింటిని పరిష్కరించేందుకు వీలున్నా నిమ్మకు నీరెత్తిన చందంగా ప్రజాప్రతినిధులు మిన్నకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. డివిజన్‌లో రైతులు ఎదుర్కొంటు న్న ప్రధానమైన సమస్యల పరిష్కారానికి చర్యలు గైకొనా లన్న విజ్ఞప్తులు చెవిటివాని ముందు శంఖం ఊదిన చం దంగా మారుతొంది. రైతుల సమస్యలపై సంబంధిత అధికార్లు, ఇక్కడి ప్రజాప్రతినిధుల మొదలు మంత్రుల వరకు దశాబ్దాల నుండి ఇస్తున్న హామీలకు కొదవలేదు. పూర్తిగా వర్షాధారంపై ఈ డివిజన్ ఆయకట్టు రైతులు ఆధారపడి ఉ న్నారు. దీంతో గత రెండు దశాబ్దాల పరిస్థితి పరిశీలిస్తే ఏడె నిమిదేండ్లు మాత్రమే ఇక్కడి ఆయకట్టు రైతులు పంటలు సా గు చేసుకునేందుకు పూర్తిస్థాయిలో వర్షాలు కురిశాయి. మిగి లిన సంవత్సరాలన్నీ తమ ఆయకట్టు భూములను బీడుగానే ఉంచుకోక తప్పలేదు. వర్షాలపై నమ్మకం లేక చాలామంది రైతులు ఇతర వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. మరికొందరు పొట్ట చేతబట్టుకొని గల్ఫ్ దేశాలకు వలసలు వెళుతున్నా రు. పది ఎకరాలున్న రైతు కూడా గల్ఫ్ దేశాలకు వలసలు వెళుతున్నారంటే ఇక్కడి వర్షాభావ పరిస్థితులు అర్థం చేసుకో వచ్చు. శాశ్వితంగా ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలు పరిష్కరించేందుకు గాలేరు-నగరి కాలువ పనులు పూ ర్తి చేసే విషయంలో హామీలతోనే సరిపుచ్చుతున్నారు. అలా గే ఇక్కడి పెన్నా, చెయ్యేరు నదుల్లో సుమారుగా 100కు పైగా టిఎంసిల భూగర్భజలాలున్నాయని నిపుణులు పేర్కొం టున్నా ఆ దిశగా ఎత్తిపోతల పథకాలపై ఇక్కడి ప్రజాప్రతిని ధులు దృష్టి పెట్టరు. ఇక వాణిజ్య రైతుల పరిస్థితులు చూస్తే వర్షాభావంలో భూగర్భజలాలు ఇక్కడ అడుగంటి పోతుండడం, తదితర ఆవాంతరాలు బావుల క్రింది వాణిజ్య రైతులను బాధి స్తున్నాయి. దీనికితోడు ప్రకృతి వైపరీత్యాలు రైతాంగాన్ని దిక్కుతోచని స్థితికి చేరు స్తున్నాయి. ఈ పరిస్థితులను శాశ్వితంగా దూరం చేసి రైతును ఆదుకునేవారు కాన రావడం లేదు. అధికార్లు చిత్తశుద్ధితో పనిచేస్తే ఇక్కడి పరిస్థితులు ఇంత దారుణం గా ఉండవని రైతులు అంటున్నారు. ముఖ్యంగా నీటి వనరులు సంతృప్తికరంగా తీర్చిదిద్దాలని రైతులు కోరుతున్నారు. అందువల్ల ఒక ఏడాది వర్షపాతం తక్కువైనా భూగర్భజలాలు దారుణంగా అడుగంటిపోవని చెపుతున్నారు.



### - పడిపోతున్న పండ్ల ఉత్పత్తులు

రాష్ట్రంలో పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందిన రాజంపేట డివిజన్‌లో నీటి ఎద్దడి, వర్షాభావ పరిస్థితులకు తోడు సరైన గిట్టుబాటుధరలు లేకపోవడం, శీతల గిడ్డంగులు లేకపోవడం, మార్కెటింగ్ వసతులు కల్పించకపోవడం, దళారుల జోక్యంతో పండ్ల ఉత్పత్తి గణనీయంగా పడిపోతుంది. వర్షాభావ పరిస్థితులకు తోడు బావుల కి ంద వేసిన పంట పొలాలను, పండ్లతోటలకు పెనుగాలులు, ఏనుగులు, అడవి పందుల మందలు పడి ధ్వంసం చేస్తుండడంతో ప్రస్తుతం రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఒకవైపు నీటి ఎద్దడి, మరోవైపు ఇతర అవాంతరాలతో రైతులకు వ్యవసాయంపై రోజురోజుకు ఆసక్తి సన్నగిల్లుతుంది. శీతల గిడ్డంగులు లేని కారణంగా గిట్టుబాటు ధరలు వచ్చేవరకు తమ పంటను నిల్వ ఉంచుకునే వసతిని ఇక్కడి వాణిజ్య రైతులు కోల్పోతున్నారు. అలాగే మార్కెటింగ్ యార్డుల్లో అన్ని రకాల పంటలు రైతులు విక్రయించేందుకు, ఎగుమతి చేసుందుకు అవసరమైన వసతులు పూర్తిగా కరవయ్యాయి. అంతకు మించి ఇక్కర తరచూ వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే గాలేరు-నగరి ప్రాజెక్టు కాలువలను పూర్తి చేయలేకపోవడంతో ఆయకట్టు భూములకు సాగునీరు లేక బీడుగా ఉంచుకునే పరిస్థితులు తప్పడం లేదు. అలాగే ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయే రైతులను ఆదుకునేందుకు వీలుగా సరళతరమైన బీమా వసతులను కల్పించడంలో కూడా ఇక్కడి ప్రజాప్రతినిధులు సఫలం కాకపోవడం కారణంగా ఇక్కడి వాణిజ్య రైతాంగం తీవ్రంగా నష్టపోతుండడం విచారకరం.

### - చెరువులకు శాశ్వత మరమత్తులు చేపట్టాలి

చెరువుల్లోకి చేరిన వరద నీరు దీర్ఘకాలం ఉండాలంటే చెరువులకు శాశ్వత మరమత్తులు అవసరమని రైతులు అంటున్నారు. గత ఏడాదిని ప్రక్కన పెడితే వర్షపాతం తక్కువ కావడంతో ఇక ఇక్కడి పరిస్థితి ఊహించుకోవచ్చు. చాలా చెరువులకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి సరిపెడుతున్నారు. సాగునీటి సంఘాలు వచ్చిన తరువాత చెరువులకు తాత్కాలిక మరమ్మత్తులు మాత్రం జరిగాయి. పూర్తిస్థాయి మరమ్మత్తులు జరిగేందుకు తగినన్ని నిధులు లేనందువల్ల చెరువుల మంమ్మత్తులు పూర్తిస్థాయిలో జరుపుకోలేకున్నాయి. ఇక్కడ చాలా చెరువుల పరిస్థితి ఇలాగే ఉంది. ఇకపోతే బోర్లు, బావుల కి ంద తక్కువ పరిధిలో వరి, అరటి, నిమ్మ, పసుపు, తదితర పంటలు వేస్తున్నా దిగుబడి మాత్రం నిరాశాజనకంగా ఉంది.

## నకిలీ బొప్పాయ నర్సరీలతో అల్లాడుతున్న రైతన్నలు

### ప్రమాణాలు లేకుండా బొప్పాయ మొలకలు పెంపకం



చిట్వేలి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

బొప్పాయ అంటేనే రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి మండలంతో సహా నకిలీ నర్సరీల యజమానులు, దళారీలు, వ్యాపారులు బొప్పాయ రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. తైవాన్ రెడ్‌లేడి బొప్పాయ రకంనే రైతులు సాగు చేయడానికి ఆసక్తి చూపుతారు. ఈ విత్తనాలు ఎలా ఉంటాయో రైతులకు తెలియదు. వ్యాపారులు, నర్సరీల నిర్వాహకులు వారికిమాత్రమే అసలు కథ తెలుసు. కోడూరు నియోజకవర్గంలో హార్టికల్చర్ అనుమతి పొందిన బొప్పాయ నర్సరీలు రెండో మూడో ఉంటాయి. చిట్వేలి మండలంలో ఒక నర్సరి మాత్రమే అనుమతి పొంది ఉంది. కోకొల్లలుగా నకిలీ నర్సరీలు పుట్టుకొచ్చాయి. రైతుల వద్దకు వెళ్లి మొలకలు ఇస్తాం. కాయ కోస్తాం, మీరు సాగు చేయండని నమ్మబలుకుతారు. ప్రతియేటా రైతులు నకిలీ మొలకల బెడద వేధిస్తూనే ఉంది. నకిలీ నర్సరీలు 2, 3 నెలలు మాత్రమే కనిపిస్తాయి. ఆ రెండు మూడు నెలలు అప్పటికప్పుడ కర్రలు నాటడం, మట్టి సంచుల్లో బొప్పాయ మొలకలు పెంచడం వ్యాపారులకు ఇవ్వడం వారు కొంతమంది రైతులకు ఇవ్వడం జరుగుతోంది. అంతే ఇక్కడే మెలిక తిరిగింది. గుడిసెమీద దెబ్బ వేసి నర్సరీ అడ్రస్సు లేకుండా తాత్కాలికంగా వేసిన షెడ్‌లు పెరికివేస్తారు. మొలకలు ఇచ్చినతను కనపడడు. వ్యాపారిని అడిగితే ఉన్న మొలకలేగా ఇచ్చాము అని చెప్పి చేతులు దులుపుకొంటున్నారు. చిట్వేలి మండలంలోని గట్టు మీదపల్లె గ్రామానికి చెందిన అదే దారిలో ఉండే ఓ నకిలీ నర్సరీలో పెంచిన మొక్కలను రైతు వెంకటసుబ్బయ్యతో పాటు ఆయన అన్న సువ్వారపు సుబ్బరాయుడు మొక్కలు తెచ్చుకొని నాటుకొన్నారు. బొప్పాయ చెట్టు ఏపుగా పెరుగు తుందేకాని ఇప్పటికీ కాయలు లేకపోవడంతో లబోదిబోమంటున్నారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టేందుకు కూడ వెనుకాడబోమని, ఇటువంటివారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆ రైతులు కోరారు. ఒకటా.. రెండా సుమారు ఐదారు సంవత్సరాల నుండి ఇదే తంతు నడుస్తోంది. రైతు నష్టపోతున్నారే తప్ప దళారి వ్యవస్థను రూపుమాపేవారు లేరు. రెండు మూడు నెలలకు నర్సరీలు దర్శనమిస్తున్నా వాటిపై చర్యలు లేవు. నకిలీ విత్తనాలతో మొలకలు రైతులకు అంటగడుతున్నా అడిగే అధికారులే లేరు. బొప్పాయ మొలకలు రెండు నుంచి మూడు నెలల పాటే తాత్కాలిక నర్సరీల్లో ఏర్పాటు చేస్తారు. ఇదేవిధంగా కొనసాగితే ముప్పు తప్పదని రైతులు ఆందోళన చేపట్టే పరిస్థితి వస్తుందని రైతులు అంటున్నారు.

## నిమ్మ పంట.. లాభాల బాట..

కడప, అక్టోబర్ 8 ప్రభాతవార్త ప్రతినిధి :



గత ఐదు సంవత్సరాలుగా ఎన్నడు లేని విధంగా పులుసు నిమ్మ ధర పలికింది. 2019-2021లో 45 కేజీల మూట రూ.1800 మించిన దాఖలు లేవు. ఒక పక్క ధరలు లేక మరోపక్క కరోనా కారణంగా నిమ్మరైతులు తోటలను వదిలేశారు. 2016-2017లో వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తోటలకు నీరు అందించలేక సుమారు రైల్వేకోడూరు, రాజంపేట, బద్వేలు నియోజకవర్గాలలో ఎక్కువగా నిమ్మతోటలు నిట్టనిలువున ఎండిపోయాయి. అరోకరగా ఉన్న నీటితో బతికిబట్టకట్టిన తోటల్లో కాపు కాసిన కొనుగోలు చేసిన నాథుడు లేక తోటలను కాయలు కొయ్యకుండా వదిలేశారు. రోజుకు కాయలు కోత కొయ్యాలంటే ఒక కూలికి రూ.500, గోనసంచి రూ.50లు, రవాణా సౌకర్యానికి మూటకు రూ.10లు ఖర్చు పెట్టిన 50 కేజీల మూటకు రూ.600 నుంచి 800 ధర పలికింది. ఈ ఏడాది మార్చి నుంచే నాణ్యత కల్గిన కాయలు కేజి రూ.250 ధర పలికింది. 50 కేజీల మూట 6 వేలు నుంచి 8వేలు రావడంతో నిమ్మ రైతులకు పంట పండిందని చెప్పవచ్చు. రాష్ట్రంలో వేలూరు, ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని గూడూరు, ఉమ్మడి కడప జిల్లాలోని పెనగలూరు, నందలూరు, పుల్లంపేట, రాజంపేట, చిట్వేలి మండలాలతో పాటు బద్వేలు, పోరుమామిళ్ళ, అట్లూరు మండలంతో పాటు వేంపల్లి మండలంలో నిమ్మ తోటలు సాగు చేస్తున్నారు. గతంలో 20వేల హెక్టార్లు నుండి 30 వేల హెక్టార్లలో పంట సాగు అయ్యేది. ప్రతి ఏడాది కడప జిల్లా నుంచి తమిళనాడు, బాంబే, పూనే, హైదరాబాదుతో పాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతులు జరిగేవి. ఎక్కువగా కడప, నందలూరు, రైల్వేకోడూరు, రాజంపేట రైల్వే స్టేషన్ నుంచి వివిధ రైలు మార్గాల ద్వారా తరలించేవారు. గత 7 సంవత్స రాలుగా రైల్లో కాకుండా లారీల ద్వారా కాయలను ఎగుమతి చేస్తు న్నారు. వర్షాలు సరిగా కురవక పోవడంతో నిమ్మపంటలు పూర్తిగా రైతులు సాగు చేయడం మానేశారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏలూరులో 45 వేల ఎకరాలలో గూడూరు, రాపూరు, వెంకటగిరి, నెల్లూరులోని కొన్ని ప్రాంతా ల్లో కలిపి 70వేల ఎకరాలలో నిమ్మ తోటలను సాగు చేస్తున్నారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో 4వేల ఎకరాలు సాగు చేస్తుండగా వేంపల్లి, బద్వేలు, అట్లూ రు, పోరుమామిళ్ళలో 2వేల ఎకరాలలో పంట సాగు అవుతుంది. ఈ ఏడాది ధర పలకడంతో రైతులు తిరిగి నిమ్మపై ఆశలు పెంచుకుంటున్నారు. ఒక అంటు చిన్న గడ్డ రూ.50, పెద్ద గడ్డ రూ.100లు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ఎకరా కు ఖర్చు తక్కువగా ఉండడం. మూడు సంవత్సరాల తర్వాత కాయ కోతకు రావ డంతో పాటు సుమారు 20యేళ్లు వరకు చెట్లు కాపు ఇవ్వడం జరుగుతుంది. రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి నియోజవర్గాలలో రైతులు నిమ్మతోట సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడాది ధర రావడంతో రైతులు తోటల్లో పిం దెలను కూడా కోసి మార్కెట్‌కు తరలిస్తున్నారు. వ్యాపరస్తులు కూడా నాణ్యతను బట్టి 50 కేజీల మూట రూ.3వేల నుంచి 6వేల వరకు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. పంట తక్కువ ధర ఎక్కువ రావడంతో నిమ్మ రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పసుపు రైతుకు తప్పని కష్టాలు

### దిగుబడి తక్కువ...

### ధరలు లేక రైతు దిగాలు



పసుపు పంట కల్లం వద్ద రైతులు

చిట్వేలి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

గతంలో రైతన్న పసుపు పంట పండించాలంటే ఉత్సాహంగా పండించేవారు. రాను రాను పసుపు పంట కరవవుతుందేమోనన్న అనుమానాలు లేకపోలేదు. చిట్వేలి మండల వ్యాప్తంగా ఈ యేడాది 200 హెక్టార్లకు మాత్రమే పరిమితి చెందింది. ఇందులోను గత సంవత్సరం కురిసిన వర్షాల వల్ల నీరు నిల్వ ఉండడంతో భూమిలో తేమ శాతం ఎక్కువ కావడంతో పసుపు కొమ్ము కుళ్లిపోయింది. ఎంతో ప్రయాసలు పడి పసుపును పండించిన రైతుకు ఈ యేడాది కూడ నష్టాలబారిన పడవేసింది. అయితే పసుపు పండించాలంటే అధికంగా ఖర్చులు అవుతున్నాయి. రాబడి మాత్రం ఖర్చు అయ్యింది. పంట దిగుబడి అంతంత మాత్రంగానే ఉండడంతో పసుపు రైతులు ఆందోళన నెలకొనే పరిస్థితులు నెలకొన్నాయి. దిగుబడి వచ్చిన పసుపును తీసేందుకు కల్లంలో రాత్రింబవళ్లు కష్టపడి భూమిలో ఉన్న పసుపును వెలికితీసేందుకు ఐదారు రోజుల పాటు శ్రమించాల్సి ఉంది. ఏ పంట వేసినా రైతును కష్టం వెంటాడుతూనే ఉంది. అదేవిధంగా పసుపు రైతు కూడ ఈ యేడాది నష్టాల ఊబిలోకి ఇరుక్కుపోయారు. పసుపు పండించాలన్నా రైతన్న భయపడే పరిస్థితి నెలకొంది. పసుపు పంటపై ఎక్కువ వర్షాభావ ప్రభావం చూపినా నేల స్వలాభాన్ని బట్టి దిగుబడి వస్తుంది.

**పాసుపోర్టు పోయినది**

జి.వీరనాగయ్య తండ్రి: నాగన్న డి.నెం. 4/116, కావలిగడ్డ, వంగిమళ్ల గ్రా॥ వీరబల్లి మం॥, కడప జిల్లా, ఎ.పి. నా పాస్ పోర్టు నెం. U0466359 నాపాస్‌పోర్టు పోయినది. దొరికినచో సెల్ నెం. 6305756902 తెలుపగలరు.

## రాహుల్ జోడో పాదయాత్రకు తరలిరండి

### మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ రాష్ట్రంలో చేపట్టనున్న భారత్ జోడో పాదయాత్రకు తరలి రావాలని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపునిచ్చారు. శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ ఈనెల 18 నుంచి 21వరకు నాలుగు రోజులు పాటు రాష్ట్రంలోని అనం తపురం, కర్నూల్ జిల్లాల్లో చేపట్టే రాహుల్ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. పాదయాత్రతో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఏపికి ప్రత్యేక హోదా కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు షంషీర్, నాగూర్‌వల్లీ, వేమయ్య, రెడ్డిసాబ్, ఇంతియాజ్, నజీర్‌బాషా, రాజేష్, రెడ్డిబూ పాల్గొన్నారు.

## హిందూ శ్మశాన వాటికలో బోర్డు ఏర్పాటు

మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :




పట్టణ సమీపంలోని బసినికొండ పంచాయితీ రామాచార్లపల్లె వద్ద హిందూ శ్మశాన వాటిక వద్ద పూజలు చేసి బోర్డు ఏర్పాటు చేసినట్లు రాజంపేట పార్లమెం టరీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. శనివారం స్మశాన వాటిక స్థలాన్ని సందర్శించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ ఆర్టీఓ ఎంఎస్.మురళి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల సహకారంతో హిందూ స్మశానస్థలాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా వారు సహకరించారన్నారు. హిందువులు ఈ స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కత్తిలక్ష్మన్న, బాలప్పగారి రమణ, నవీన్‌చౌదరి, రామ్మూర్తి, రామ చంద్ర, నరసింహులు, రెడ్డప్ప పాల్గొన్నారు.

## గుమ్మసముద్రం చెరువు నీటితో కళకళ

బి.కొత్తకోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త :



గతరెండు నెలల క్రితం భారీ వర్షాల కారణంగా చెరువు నీటితో నిండి మొరవ పోయింది. రెండోసారి మళ్ళీ మొరవ పోతూ నీటితో కళకళలాడుతోంది. బి.కొత్త కోట మండలానికి చెందిన రూరల్ పరిధి లో ఉన్న గుమ్మసముద్రం చెరువు నిండకుండలా నిండి శనివారం మొరవ పోతోంది. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మూడు చెరువులు నిండి పూర్తిగా రోడ్డుపై మొరవ పోతుండడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## షాదీ తోఫా పథకం మైనార్టీలకు వరం

### పీలేరు నియోజకవర్గ మైనార్టీ నాయకులు అబ్దుల్‌కలీమ్

వాల్మీకిపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి షాదీ తోఫా పథ కాన్ని ప్రకటించడం మైనార్టీలకు ఓ వరమని పీలేరు నియోజకవర్గ మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలి పారు. మంత్రితో పాటు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి శనివారం పీలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మైనార్టీ నాయకులు అబ్దుల్‌కలీమ్ కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా అబ్దుల్‌కలీమ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు షాదీతోఫా పథకంతో మైనార్టీ యువతుల వివాహలకు రూ.లక్ష ఆర్థికాసంయ అందించేందుకు ఉత్వర్వులు జారీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఇది వైసిపి పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసిపి మైనార్టీ నాయకులు అబ్దుల్‌కలీమ్‌ను శాలువాత సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై పోలీసుల దాడులు

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 8, ప్రభాతవార్త:



మండలంలోని పందిళ్లపల్లి పంచాయతీలోని జే.వడ్డేపల్లి సమీపంలోని అడవిలో శనివారం పోలీ సులు దాడులు నిర్వహించి 200లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా పందిళ్ల పల్లి కురునూతల అడవి ప్రాంతంలో నాటు సారా క్యాంపులు జరుగుతున్నట్లు అందిన సమాచారం అందడంతో దాడులు నిర్వహించి ఊటను ధ్వంసం చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతలను కలిసిన డిపిఎంఓ

కలికిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని శనివారం డిపి ఎంఓ డాక్టర్ లోకవర్ధన్ మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఈనెల 15నుంచి అమలుచేస్తున్న ఫ్యామి లీ ఫిజిషియన్ ఫిక్సిడే కార్యక్రమం గురించి ఎమ్మెల్యేకి వివరించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ ఫిక్సిడే కార్యక్రమం ద్వారా సచివాలయాల్లో గ్రామీణ ప్రాంత గర్భ వతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకుప్రభుత్వం చేపట్టే పథకాల గురించి ఎమ్మె ల్యేకు వివరించారు. జిల్లాలో డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను తరచూ తనిఖీలు నిర్వహిస్తూ వైద్యసిబ్బందికి సూచనలు ఇస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యేకు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే చింతల మాట్లా డుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై వైద్యసిబ్బంది ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు అక్టోబర్ 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధి లోని 10వవార్డు వాజ్పేయినగర్ , హోమస్‌పేటలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీ దేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల లబ్ధి తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు వార్డులోని సచివాలయాన్ని సందర్శించి సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన ప్రజల అభిప్రాయం ఎలా ఉందని సచివాలయ సిబ్బందిని వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. హోమస్ పేటలోని వైసిపి కార్యకర్త ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకుని ఆయనకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌ను గెలిపించుకోవాలని చెప్పారు. కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీ దేవి నాగరాజు, కౌన్సిలర్లు ఇర్ఫాన్‌భాష, కమల్ భాష, జిలాని, సత్యం, షేక్ కమల్ భాష, యాల్లాల మహమ్మద్ గౌస్, మాజీ కౌన్సిలర్ కాకర్ల స్వర్ణలత, బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ రసపుత్ర రజిని, పార్వతి వైసిపి నాయకులు దేసు రామ్మోహన్ రెడ్డి, ఆచారి కాలనీ శివారెడ్డి, రాయపరెడ్డి, కంభం పాములేటి, వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సర్పంచ్ రవనక్‌ను పరిమర్శించిన ఎమ్మెల్యే చింతల

గుర్రంకొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ద్విచక్రవాహనంలో గాయపడిన ఖండ్రిగ సర్పంచ్ రవనక్‌భాషాను శని వారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరామర్శించారు. గత పదిరోజుల క్రితం ద్విచక్ర వాహనంతో గాయపడడంతో ఖండ్రిగలోని తన నివాసానికి వెళ్ళి రవనక్‌భాషాను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర, జెడ్పిటిసి ముక్తియార్ అలీఖాన్, ఆర్‌బికె ఛైర్మన్ జయచంద్రారెడ్డి, నల్లకాసుల శేకర్, కాలేశా, ఎంపిటిసి రాజగోపాల్, మార్కెట్ యార్డు ఛైర్మన్ రవినాయక్ వున్నారు.

## సమయపాలన పాటించని బార్లపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ప్రొద్దుటూరులోని బార్ల నిర్వాహకులు ఉదయం 10 గంటల లోపే ఓపెన్ చేస్తున్నారని 10 గంటల లోపు ఓపెన్ చేయడం చట్ట విరుద్ధమని, కొంతమంది బార్ల నిర్వహకులు ఉదయం ఐదు గంటలకే ఓపెన్ చేసి అధిక రేట్లకు విక్రయిస్తు న్నారని రాయలసీమ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ విషయమై ఎస్బిబి అధికారులను కలిసిన మైదుకూరు రోడ్డులోని మద్యం డిపో అధికారుల్ని కలిసిన ఉపయోగం లేదని, చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీన్ని బట్టి అధికారులకు ముడుపులు వస్తున్నాయని, అర్థము అవుతుందని విమర్శించారు ఈ విషయమై స్పందన ద్వారా వినతి ఇవ్వనున్నామని, ప్రొద్దుటూరులోని అధికారులు నిర్వీర్యం అయి పోయారని ప్రతాప్ రెడ్డి విమర్శించారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం..రాగివైరు చోరీ

బి.కొత్తకోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త :



ఓ రైతుకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ చోరీకి గురైన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. బి.కొత్తకోట మండల మొటుకు గ్రామానికి చెందిన శంకం పొలంలో ఈనెల 2వ తేదీన గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి అందులోని రాగివైరు చోరీ చేశారు. రైతు ఫిర్యాదు అందుకున్న ఎలక్ట్రికల్ ఏఈ గిరి ఎస్ఐ రామ్మోహన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సరికొత్త ఆశలతో రబీకి రైతన్న రెడీ

రాయచోటి, అక్టోబర్ 08 ప్రభాతవార్త:





అన్నమయ్య జిల్లాలో రైతులు సరికొ త్త ఆశలతో రబీ పంటలు సాగు చేయడా నికి సన్నద్ధమవుతున్నారు. ఇటీవల నాలు గు రోజులుగా కురిసిన వర్షాలకు రైతులు పొలాలను దుక్కి చేయడానికి రెడీ అవు తున్నారు. జూన్ నుంచి జూలై 15 లోపు వర్షాలు బట్టి పంటలు సాగు చేయడం జరుగుతుంది. రైతుల అవసరాలు తగ్గట్టు గా అధికారులు రబీ ప్రణా ళిక రూపొందించారు. మే నెలలోనే రైతులకు సబ్సిడీ వేరు శనగకాయలుతో పాటు కంది, పెసర విత్తనాలను అందిస్తే సాగు చేయడానికి అనువుగా ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు ముందుకు కదులుతున్నారు. రైతులకు అవసర మైన ఎరువులు అందించడానికి అవసరం మేరకు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో 2.35 లక్షల ఎకరాలు సాధారణ విస్తీర ్ణం కాగా, అధికంగా రైతులు వేరుశనగ సాగు చేయను న్నారు. ఖరీఫ్‌లో రైతులు విస్తారంగా వేరుశనగసాగు చేయ డం జరుగుతుంది. ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా వస్తాయని భావించిన రైతులు వేరుశనగ, గత ఏడాది సాగు చేసే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది 110 ఎకరాల్లో సాగైన ప్రొద్దుతిరుగు డు, ఈసారి రెండు వందల హెక్టార్ల వరకు సాగు అవుతుం దని అధికారులు పేర్కొంటున్నారు. కంది పంట కూడా గతంతో పోలిస్తే ఈసారి సాగు పెరిగే అవకాశం ఉంది. రాగి, పెసర ఇతర అనేక పంటలు కూడా పెరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 76 వేల క్వింటాళ్ల సబ్సిడీ వేరుశనగ విత్తనాలు అవసరమని వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పంపించారు. అలాగే పిల్లి పెసర ఇతరత్రా కలుపుకొని 2820 క్వింటాళ్ల కందులు 70 క్వింటాళ్ల రాగులు, 25 క్వింటాళ్ల పెసర, 96 క్వింటాలు అవసరమవుతాయని ప్రతిపాదనలు పంపారు. ఇందులో వేరుశనగకు సంబంధించి కె-6 రకం, 52728 క్వింటాళ్ల నారాయణ రకం, 23931 క్వింటాలు అవసరమ ని ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతానికి 45 వేల 857 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. యూరియా 18.183 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 17.312 డిఏపి 4660 మెట్రిక్ టన్నులు అవసరమని నివేదికలు ఉన్నతాధికారులకు పంపినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు ఆరుతడి పంటలకు ఆసక్తి చూపిస్తున్నట్లు వ్యవసాయ ఆధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వేరువనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలు సాగు చేయాలని భావిస్తున్నారు. కొన్నిచోట్ల రైతులు వాణిజ్య కూరగాయల పంటల సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని భావిస్తున్నారు.

## నేడు విశ్వ ప్రవక్త మహమ్మద్ (స.ఆ.స) జన్మదినం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 8, ప్రభాతవార్త:

సర్వమానవాళీ మహోపకారి విశ్వ ప్రవక్త మహమ్మద్ స.అ.స జన్మదిన వేడుకలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయి. ప్రవక్త జన్మదిన వేడుకలను జల్సా ఏ మిలాద్ ఉన్ నబీ అంటారు. శనివారం మత గురువు మహమ్మద్ అలీ బాగ్దాది ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరి ఈ సారి కూడా స్థానిక ఇనాయత్ ఖాన్ థాలీమ్ వద్ద నుంచి మిలాద్ ర్యాలీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. నగరంలో పలు ప్రాంతాల్లో వేకువ జామున నమాజ్ తరువాత అన్నదానాలు ప్రపారంభమవుతాయన్నారు.

### మహా ప్రవక్త జన్మదిన వేడుకల్లో భాగంగా రక్తదానం



నగరంలోని మట్టిపెద్దపులి వీధిలో జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో మహ్మద్ ప్రవక్త (సఅస) జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రక్తదానం చేశారు. అనంతరం యూత్ అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ సర్వ మానవాళి శ్రేయస్సు కోసం మహ్మద్ ప్రవక్తను అల్లాహ్ ఎన్నిక చేశాడన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనల్లో మానవ శాంతి కోరుకునేవారు, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టాలని, పేద వారిని ఆదుకోవాలని ఇరుగుపొరుగు వారితో మంచి సఖ్యతతో మెలగాలని హింసకు దూరంగా ఉండాలని చెప్పేవారని తెలిపారు. కార్యక్రమంలో కింగ్ ఆర్ట్ కల్స్ అధినేత మహమ్మద్‌గౌస్, మను కాలేజ్ ప్రొఫెసర్ సికిందర్ హుసేన్, సంఘ నాయకులు సలీం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వభూములను కాపాడండి : రమణారెడ్డి

పెద్దమండ్యం అక్టోబర్ 8 ప్రభాతవార్త



బస్టాండ్‌లోని సర్వే నెంబర్లు, 2008, 2010. 2011, 212 లోని ప్రభుత్వ భూమిని కొందరు అధికార పార్టీ నేతలు ఆక్రమించుకుని అక్రమకట్టడాలు నిర్మించుకున్నారు. కబ్జాదారుల నుండి విడి పించి ఎన్నోసంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్టాండ్ నిర్మాణం పనులు చేపట్టాలని అఖిలభారత రైతు కూలీ సంఘం కార్యదర్శి రమణారెడ్డి, మండల రైతులు డిమాండ్ చేశారు. నెల క్రితం అన్నమయ్య జిల్లా కలెక్టర పిఎస్‌గిరీషా కూడా స్థలంలో బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని తహశీల్దార్ నిర్మలమ్మకు సూచించారు. రీసర్వేలో బాగంగా చాలా మంది రైతులకు ఈకేవైసి లేనందున ఆర్‌వోఆర్‌సమస్యలు తలెత్తాయని వాటిని పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. మండలం సమీపంలో ఎక్కడెక్కడ ప్రభుత్వభూములు ఉన్నా యో వాటిపై సూచికబోర్డులు ఏరా ్పటు చేయాలని తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మండల సంఘం నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో కుక్కల స్వైర విహారం

తంబళ్లపల్లె, అక్టోబరు 8, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. తంబళ్లపల్లె పురవీధుల్లో పదుల సంఖ్యలో కుక్కలు తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. నడిరోడ్లపై తిరుగుతూ వచ్చి పోయే పాదాచారు లకు ఆటంకం కలిగిస్తున్నాయి. కుక్కల స్వైర విహారంతో వాహన చోదకులు ఇ బ్బందులు ఎదుర్కొంటుండగా ద్విచక్ర వాహన దారులైతే తీవ్ర ఇబ్బందలకు గురవుతున్నారు. ఈ కుక్కలు పలు వీధుల్లో పెంపుడు కోళ్లను ఎత్తుకెళ్లడం పరి పాటైంది. ముఖ్యంగా మండల కేంద్రంలో నిత్యం విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులు, వృద్ధులు కుక్కల బారి నుంచి తప్పించు కోవడానికి నానా అగచాట్లు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో కుక్కలకు పిచ్చి పట్టి జనావాసాల్లోని చిన్నారులు, ప్రజలతో పాటు పశువులను ఎక్కడ కాటేస్తాయోనని భయాందోళన కు గురవుతున్నారు. రోజురోజుకు తంబళ్లపల్లెలో కుక్కల సంతతి రెట్టింపవుతోం ది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కుక్కల నివారణకు గర్భ నిరోధక వ్యాక్సిన్ వేయించాల్సి ఉంది.

## రూ.12కోట్లతో పీఆర్ అభివృద్ధి పనులు : ఏఈ

తంబళ్లపల్లె, అక్టోబరు 8, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు సుమారు రూ.12 కోట్లతో అభి వృద్ధి పనులు వేగవంతం చేసినట్లు పంచాయతీ రాజ్ ఏఈ హరినాథ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 12 సచివాలయాలకు గాను 8 పూర్తి అయ్యాయని తంబళ్ల పల్లె, ఎన్.కొట్టాల, ఎద్దులవారిపల్లి, కుక్క రాజుపల్లి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. 11 రైతు భరోసా కేంద్రాలకు గాను 9 పూర్తయ్యాయని కోటకొండ, ఎద్దులవారిపల్లి పనులు వేగవంతం చేసినట్లు చెప్పారు. నాలుగు వైద్య శాలలు, డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. మండలంలోని నిర్మాణ దశలో ఉన్న కార్యాలయాలు మొత్తం నవంబరు లోపు పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశాలు జారీ చేశారని అందుకు అనుగుణంగా పనులు జరుగుతున్నట్లు చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు గాయపడిన సంఘటన శనివారం పట్టణ శివార్లలో జరిగింది. బాధితుని కథనం మేరకుపట్టణంలోని బర్మారోడ్డుకు చెందిన కేశవరావ్(64) ద్విచక్రవాహనంలో బైపాస్‌రోడ్డులో వెలుతున్నాడు. అదే సమ యంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం వృద్ధున్ని ఢీకొని వెళ్ళి పోయింది. తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్తానికులు గమనించి 108లో జిల్లా ఆసుపత్రికి లరించారు. రూరల్ పోలీసులు కేసు విచారిస్తున్నారు.

## గ్యాస్‌పై చేస్తున్న ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి

రాయచోటి, అక్టోబర్ 8ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ మూడు సిలిండర్లు దాటితే అదనంగా ప్రతి సిలిండర్‌కు 500 రూపాయలు వసూలు చేయాలనే ప్రతిపాదన దుర్మార్గమని తక్షణమే ఆ ప్రతిపాదన చేసే ఆలోచనను విరవించుకోవాలని ఐఎఫ్‌టియు అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక రాయచోటి ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడతూ ఏడాదికి మూడు సిలిండర్లు మాత్రమే ఇస్తామని ప్రతిపాదించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే గ్యాస్ ధరను ఇబ్బందిగా పెంచిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మళ్లీ సిలిండర్ల సంఖ్యను తగ్గించడం సమంజసం కాదన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజానీకం మీద ఈ నిర్ణయం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికే అసంఘటితరంగ కార్మికులు, సామాన్య, మధ్య తరగతి ప్రజలు రోజురోజుకు పెరుగుతున్న భారాలను భరించ లేని స్థితిలోకి నెట్టబడ్డారన్నారు. సామాన్య ప్రజల ఆదాయం, కార్మికుల, ఉద్యో గుల వేతనాలు పెరగకపోవడం, ధరల పెరుగుదల వల్ల ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఈ విధానాన్ని ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏడాదికి మూడు సిలిండర్లు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత అదనపు సిలిండర్‌లకు 500 రూపా యలు అదనంగా వసూలు చేయాలనే ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు రమణ, మదన్‌మోహన్, రైతు కూలీ సంఘం నాయకులు రమేష్, నీలావతి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లపై పరిమితి ఉపసంహరించుకోవాలి : సిపిఎం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 8, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిం డర్ల మీద పరిమితిని ఎత్తి వేయాలని అదనంగా ప్రతి సిలిండరుకు రూ.500 వసూలు చేయాలని ప్రతిపాదన దుర్మార్గ మని తక్షణమే ఆ ప్రతిపాదన చేసే ఆలో చన విరమించుకోవాలని సీపీఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్, ఎపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం కడప నగరంలోని పాత బస్టాండులో ఉన్న సీపీఎం కార్యాలయం వద్ద నుంచి పూలే సర్కిల్ వరకు తోపుడు బండి మీద కట్టెల పొయ్యితో నిరసన ప్రదర్శన నిర్వ హించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు చంద్రరెడ్డి, సభ్యులు ఓబులేసు, మహబూబ్ తారా, గోవిందు, జమీల, కామేశ్వరమ్మ, వెంకట సుబ్బయ్య, కేశవ గడ్డం శీను, వినోద్, షకీలా, షాకీర్, విజయ్, పవన్, రాజేంద్ర, సురేష్, తిమ్మయ్య పాల్గొన్నారు.

### గ్యాస్‌పై చేస్తున్న ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలి

కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై చేస్తున్న ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని సంవత్సరానికి వంట గ్యాస్ 3 సిలిండర్లు దాటితే అదనంగా ప్రతి సిలిండరుకు రూ.500 వసూలు చేయాలనే ప్రతిపాదనను తక్షణమే ఆ ప్రతిపాదన చేసే ఆలో చనను విరమించుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి షేక్ మగ్బుల్‌బాషా స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు బాల చెన్నయ్యతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మగ్బుల్ బాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 3 సిలిండర్లు దాటితో అదనంగా వసూలు చేయాలనడం దుర్మార్గమన్నారు. 3 సిలిండర్ల ఆలోచన తక్ష ణం వెనక్కి తీసుకోనిపక్షంలో ప్రజలతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## వ్యవస్థలను నిర్వీర్యం చేసే దిశగా రాష్ట్రంలో పాలన

### - టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జిలానీ బాషా

కడప ఏడురోడ్లు, అక్టోబరు 8, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీ ర్యం చేసే దిశగా ప్రభుత్వ పాలన సాగుతోందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జిలానీ బాషా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం తన కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లా డారు. విద్యా సంవత్సరం ప్రారంభంమై 4 నెలలు అవు తున్నా పాఠ్య పుస్తకాలు ఇంకా అందని పరిస్థితి నెలకొందన్నారు. త్రైమాసిక పరీక్షలు వాయిదా వేసుకున్న దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు నిబంధ నల వలన సంక్షేమ పథకాలు అందని దుస్థితి ఏర్పడిందన్నారు. ఉదాహరణకు కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాలకు వధూవరులు 10వ తరగతి పాసైనట్లు విద్యార్హత నిబంధన పెట్టారు. ఏ ఒక్కరికి విద్యార్హత లేకుంటే పథకానికి అనర్హు లవుతారన్నారు. రాష్ట్రంలో దివాలా దిశగా సాగుతుంటే అసెంబ్లీలో కూర్చొని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని కబుర్లు చెబుతారు. ఇంత వరకు ప్రభుత్వ ఉద్యో గులకు జీతాలు, పింఛన్లు పడలేదని ప్రశ్నించారు. అప్పులపై అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని మరో సోమాలియా దేశంగా మార్చాలని ఉన్నారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్కసారి అవకాశమిస్తే ప్రజలను అవస్థల పాలు చేస్తారా అని మండి పడ్డారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు.

## అన్నదానాన్ని కొనసాగిస్తున్న చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు అక్టోబర్ 8, ప్రభాతవార్త



పొద్దుటూరు పట్టణంలో గత ఐదు నెలలుగా పేద ప్రజలకు పాదచారులకు ప్రయాణికులకు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజ గోపాల్ విజయవంతంగా అన్నదాన కార్య క్రమం కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలో ఆయన అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఎంతో సేవా గుణం కలిగి ఐదు నెలలుగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్న చల్లా రాజగోపాల్ ను అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు భగ వంతుడు ఆయనకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు శక్తిని కలగజేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా శివ చల్లారవి జయచంద్ర ఈశ్వర్ రెడ్డి తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవి గౌడ్ రామచంద్ర రాజు రమణ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జీవోను సవరించి పదోన్నతులు చేపట్టాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 8, ప్రభాతవార్త:

ఎస్‌జీటీ ఉపాధ్యాయులు ఒక సబ్జెక్టులో పదోన్నతిని వద్దనుకుంటే తిరిగి వేరే సబ్జెక్టును ఎన్నుకునేందుకు ఒక సంవత్సరం వరకు అర్హత లేదని ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఉపాధ్యాయ సంఘం కడప జిల్లా అధ్యక్షులు వెంకట రామిరెడ్డిలు అన్నారు. రెండు దశాబ్దాలకు పైబడి పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు ఈ నిర్ణయం అశనిపాతం. ప్రభుత్వం గతంలో విడుదల ఆర్‌సీ నెం.877/02-3/2002 ప్రకారం ఒకటి కన్నా ఎక్కువ ప్రమోషన్ చానల్స్ ఉన్నప్పుడు ఒక ప్రమోషన్ తిరస్కరించిన 2వ ప్రమోషన్‌కు అర్హత ఉంటుంది. కావునా దీనినే ప్రభుత్వం అమలు చేసి ఎక్కువ మందికి ఆమో దయోగ్యమైన దానినే అమలు పరచాలని విన్నవించారు. వెంటనే ఈ నిర్ణ యా న్ని సరిదిద్ది ఉపాధ్యాయులందరికీ న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.

## నవరత్నాలపై దృష్టి పెట్టండి : ఎంపిడిఓ

తంబళ్లపల్లె, అక్టోబరు 8, ప్రభాతవార్త:



సచివాలయ సిబ్బంది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎంచుకున్న నవరత్నా లపై దృష్టి సారించాలని ఎంపీడీవో ఆనం ద్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. శని వారం ఆయన కోటకొండ, కుక్కరాజు పల్లి సచివాలయాలను సందర్శించి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అధి కారుల పర్యవేక్షణపై ఆరా తీశారు. ముఖ్యంగా జగనన్న పక్కా గృహాల నిర్మాణా లపై దృష్టి సారించి లబ్ధిదారులు వేగంగా నిర్మించుకోవడానికి సహకరిం చాల న్నారు. ఈకేవైసీ నమోదు, ప్రతి గ్రామంలో అమ్మఒడి, చేయూత, విద్యాదీవెన, జగనన్న గోరు ముద్ద, పలు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సచివా లయ సిబ్బంది ప్రతి గ్రామంతో పాటు ప్రతి గడపలో సమస్యలను గుర్తించి ఎప్ప టికప్పుడు పరిష్కరిం చాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట కార్యదర్శి గాయత్రి, సర్పం చులు తాళ్ల అరుణ, ఎంపీటీసీ పద్మనాభరెడ్డి, వాటర్ షెడ్ ఛైర్మన్ మల్లికార్జున, వైకాపా నాయకులు కొక్కంటి భాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :

కుటుంబసమస్యలతో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటనలు శనివారం చోటు చేసుకొన్నాయి. బాధితులు తెలి పిన వివరాలు మేరకు బి.కొత్తకోట మండలం నామాలపల్లెకు చెందిన రామ్ కుమార్ (29) కుటుంబ సమస్యలపై ఇంట్లో గొడవపడ్డాడు. దీంతో మనస్థాపానికి గురై ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తంబళ్ళపల్లె మండలం రెడ్డికోట గ్రామం కొత్తపేటకు చెందిన రెడ్డప్ప కుమారుడు భాస్కర్(35) కుటుంబ సమస్యలపై ఇంట్లో గొడవపడి మనస్థాపానికి గురైన పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుం బసభ్యులు బాధితున్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పూజలు

**గోపవరం,అక్టోబర్ 8 ప్రభాతవార్త;**



మండలంలో వల్లెరవారిపల్లెకు సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఆశ్వియజ రెండవ శనివారం వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమా నికి పరి సర గ్రామాలనుంచి అదిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్ద ప్రసాదాలను స్వీకరించారు.ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య స్వామి భక్తి శ్రద్దలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.చీడ పీడలలాంటి మరెన్నో ఇబ్బందులకు గురైన అభాగ్యులు ఆప్పుడైన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కన్నుల పండుగదా దర్శించుకొని తరీస్తూన్నారు.వీడయో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని భక్తులు శ్రీ స్వామివారి కార్యక్రమాలను వీక్షించారు.ప్రతి వారం క్రమం తప్పకుండా ప్రత్యేక పూజలో ఈ దేవదేవుని దర్శించుకోవడం భక్తులకు వరంగా మారింది.కాగా చల్లా రవిచంద్రారెడ్డి,ధర్మపత్ని సరస్వతిలు అన్నదానానికి అవసరమైన ఆర్దక సహాయాన్ని అందచేసారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా విజయవంతానికి కృషిచేసిన అందరికీ ధన్యవాదములు

**పులివెందుల రూరల్, అక్టోబరు 08, ప్రభాతవార్త :**

పులివెందులలో దసరా సంబరాల్లో భాగంగా అంకాళమ్మ దేవస్థానం నందు జరిగిన శరన్నవరాత్రి వేడుకల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ దేవస్థాన ఛైర్మన్ తిరుమలశెట్టి ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. ఆయా రోజుల్లో ప్రత్యేక పూజలు చేస్తూ కృషిచేసిన ఆలయ అర్చకులు సురేష్‌కుమార్‌బాబు, ఆలయ కమిటి సభ్యులు, దేవదాయశాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## మొక్కజొన్న రైతులకు పరిహారం మంజూరు

**దువ్వూరు, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



మండల పరిధిలో గత ఏడాది అక్టో బరు, నవంబరు నెలలో క్రాసింగ్ మొక్క జొన్న సాగు చేసి అధిక వర్షాలతో దెబ్బ తిని దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టపోయారు. ఆ రైతులకు 2 ప్రైవేటు విత్తన కంపెనీలు రూ.3.69కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. దువ్వూరు, మైదుకూరు, చాగలమర్రి మండలాల్లో సుమారు 1100 మంది రైతులు 3500 ఎకరాల్లో క్రాసింగ్ మొక్క జొన్న పంట గత ఏడాది సాగు చేశారు. ఫిబ్రవరి నెలలో మొక్క జొన్న పంట దిగుబడి సక్రమంగా రాలేదు. అధిక వర్షాల వల్ల వతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పంట దెబ్బతింది.ఈ విషయాన్ని అప్పట్లో కలెక్టరు విజయ రామరాజు, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డిలు దువ్వూరు మండలంలో పర్యటించగా రైతులు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై చర్చించి నష్టపరిహారం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఓ కంపెనీ 750 మంది రైతులకు 2500 ఎకరాలకు గాను రూ.2.39కోట్లు, మరో కంపెనీ 350 మంది రైతులకు వెయ్యి ఎకరాలకు గాను రూ.1.30కోట్లు రైతుల ఖాతాలో జమ చేసింది. తమకు నష్టపరిహారం ప్రైవేటు కంపెనీలు మంజూరు చేయడంతో అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ప్రసాద్‌రెడ్డిని రైతులు కలిసి సన్మానించారు.

## షిరిడి సాయిబాబా వార్షికోత్సవం

**బద్వేలు రూరల్, అక్టోబరు 08 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అనంతరాజపురం పంచాయతీలోని తిమ్మరాజుపల్లె గ్రామంలో షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్స వం సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమం, అభిషేకాలను గ్రామంలో ఉన్న రాములస్వామి ఆలయంలో కూడా వీరరాజు, రాజా శంకర రాజు, వేణుగోపాల్ రాజు దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వాముల వారి గ్రామోత్స వ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వ హించారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రహదారి సమస్య తీరెదెన్నడు

**బి.కొత్తకోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



కర్నాటక బార్డర్ నుంచి బీరంగి, శంకరాపురం గ్రామాల నుంచి బి.కొత్తకోటకు వెళ్ళే మార్గంలో రోడ్డంతా గుంతలమయమై అధ్వాన్నంగా తయారైంది. ఏళ్ళ రతబడి ఈ రహదారి సమస్య ప్రయాణీకులకు తలనొప్పిగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు దారి పొడవునా గుంతలుగా ఏర్పడి వర్షపునీటితో గుంతలు నిండా నీరు చేరింది. ద్విచక్రవాహనదారులు ఈ రోడ్డున ప్రయాణించాలంటే ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారిన కర్నాటక రాష్ట్రం బెంగుళూరు, కోలార్, శ్రీనివాసపురం, విజయపూర్, గౌనిపల్లె పట్టణల నుంచి అధికంగా రాకపోకలతో వాహనాలు రద్దీగా వస్తుంటాయి. దీంతోపాటు బట్లపల్లె ఇరగంపల్లె, ఎనుములపొడి, సంపతికోట, గుడిపల్లె, బీరంగి, కాసుపల్లె,శంకరాపురం గ్రామాల నుంచి పాఠశాలలకు, కళాశాలలకు ఈ రహదారినే ప్రయాణించాల్స ఉంటుంది. వర్షాకలం వచ్చిందంటే రోడ్డు మొత్తం నీటి కుంటలతో నిండి ఉంటుంది. ఈరోడ్డు దుస్థితిపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



మండలంలో జరుగుతున్న రెండో విడత నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని ఎంఈవో జక్రే నాయక్ పేర్కొ న్నారు. శనివారం అనంతపురం, వడ్డేపల్లి, లక్కిరెడ్డిపల్లె, ఈస్ట్ తెలుగు ప్రాథ మిక పాఠశాలలో ఎంఈవో, సీఆర్పీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటికేలకు మూడు నెలల్లో పనులు పూర్తి కావాలని పిల్లలకు ఎలా ఇబ్బందులు కలగకుండా కొత్త భవనాలలో విద్యను బోధించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. పనుల్లో నాణ్యత పెంచాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాడు-నేడు పనుల ఇంజనీర్ నాగరాజు, సీఆర్‌పీలు నాగేంద్ర, శశికళ, రామ్మోహన్, చంద్రకళ, మల్లికార్జున, రామాంజనేయులు పాల్గొన్నారు.

## మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించొద్దు

**పులివెందుల, అక్టోబరు 08, ప్రభాతవార్త :**



మురుగునీరు సక్రమంగా ప్రవహించేందుకు ప్రజలు ఎవరు ఆటంకం కలిగించొద్దని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఇస్లాంపురంలో కమీషనరు నరసింహారెడ్డి, వైస్‌ఛైర్మన్ హాఫీజ్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజి సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తేగా దగ్గరుండి సిబ్బందితో పరిష్కరింపచేశారు. ప్రజలు ఇంటిలోని వ్యర్థాలను మ్యాన్‌హోళ్లలో వేయకుండా చెత్త సేకరించే సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ గుర్రప్ప యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపస్‌కు జెఎస్‌సిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వడంపై హర్షం

**రాయచోటి, అక్టోబర్ 8ప్రభాతవార్త:**




ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం 1982లో స్థాపించబడి 2004లో ప్రభుత్వం చేత గుర్తింపు పొందినది, నాలుగు దశాబ్దాల తర్వాత ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘానికి (ఎపియుఎస్) జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నందు శాశ్వత సభ్యత్వం ఇవ్వడం పట్ల శనివారం సంఘ నాయకులు హర్షం చేస్తూ సీ ్వట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు చంద్రమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ముందుండి పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే విధానాలపైన, నిర్ణయాల్లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం యొక్క పాత్ర నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ సుశీల, జిల్లా కార్యదర్శి చెన్నకృష్ణ, జిల్లా కార్యాలయ ప్రముఖ్ రెడ్డి, ప్రసాద్, నాయకులు రమణ, శరణయ్య, లక్ష్మీనారాయణ, రెడ్డి బసయ్య, గణేష్, ఫయాజ్ బాషా, తదితర ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కరించిన యనమల సుధాకర్, ఈవో సుబ్బారెడ్డి

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 8ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ పట్టణంలో ప్రజలు నీటి సమస్యలతో చాలా ఇబ్బంది పడుతున్నారని గమనించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, పులివీడు పోరుమామిళ్ళ సంప్‌కు వాటర్ వచ్చు మెయిన్‌లైన్ మానస హోటల్ దగ్గర పైపులైన్ డ్యామేజ్ కావడంతో శనివారం జెసిబి, పారిశుద్ధ కార్మికుల ద్వారా మరమత్తులు చేశారు. అనంతరం సర ్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ మా పోరుమామిళ్ళ ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చిన, ఏ సమస్య ఉన్నా వెంటనే నాకు తెలియజేస్తే వాటిని వెంటనే పరిష ్కరిస్తానని తెలిపారు.

## మూడు రాజధానులే ముద్దు

**- వైసిపి మైనార్టీ నేత బేపారి మహమ్మద్ ఖాన్, వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్‌లు**

**రాయచోటి, అక్టోబర్ 8ప్రభాతవార్త:**



ఒకే రాజధాని వద్దు మూడు రాజధానిలే మద్దు అని వైసిపి మైనార్టీ నేత బేపారి మహమ్మద్ ఖాన్, వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్‌లు అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో అన్నమయ్య జిల్లా బిసి నాయకులు, మాసాపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవేంద్రకుమార్ ఆధ్వర్యంలో శనివారం 101 కొబ ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి మైనార్టీ నేత బేపారి మహమ్మద్ ఖాన్, వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహమాన్‌లు పాల్గొన్నారు. వీరికి ఆలయ ఈవో రమణారెడ్డి, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలన వికేంద్రీకరణతో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు మూడు రాజధానులు కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలకు మూలస్థంభాలుగా విజయవాడు, విశాఖపట్నం, కర్నూలులను రాజధానులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో జగన్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని చెప్పారు. రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ప్రగతిని పరుగులు పెటిస్తున్నారని బేపారి మహమ్మద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా యూత్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ఇంతియాజ్, కోఆప్షన్ మెంబర్ ఖాదర్ వలి, వైసిపి అభిమానులు ఖదీర్ జబీబుల్లా, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

**బద్వేలు అర్బన్, అక్టోబరు 08 ప్రభాతవార్త :**



స్థానిక బద్వేలు ఎల్ఐసి కార్యాలయంలో ఏజెంట్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ జెంట్స్ యూనియన్ నాయకు లు చవ్వా వెంకటరమణారెడ్డి, వెంకటరమణా రెడ్డి, నాగరాజా రావు, చెన్నయ్య, సుబ్బరాయుడు, రమణారెడ్డి, విజయ భాస్కర్ తదితరులు నిరసన కార్యక్రమంలో ప్రసంగించారు. పాలసీదారుల కోసం ఎల్ఐసీ పాలసీలపై బోనస్ పెంచాలని, పాలసీ లోన్ వడ్డీ రేట్లు తగ్గించి పాలసీదారులకు సమర్థవంతమైన సేవలందించాలని, పాలసీలపై జిఎస్టీని తొలగించాలని, ఐదేళ్ల పైబడిన ల్యాప్స్ పాలసీలను సరళంగా పునరుద్ధరించాలని, ఏజెంట్ల పిల్లలకు విద్యా రుణం ఏర్పాటు చేయాలని, ఏజెంట్లకు అడ్వాన్స్ పై వడ్డీ రేటు తగ్గించి సిఎల్ఐఏ ప్రయోజనాలు పెంచాలని, ప్రతి ఏజెంటుకు గ్రూప్ మెడిక్లెయిమ్, గ్రూప్ ఇన్సూరెన్స్, టర్మ్ ఇన్సురెన్స్ పెంచాలన్నారు. కాంట్రిబ్యూటింగ్ పెన్షన్ స్కీమ్ పెంచాలంటూ లియాపి 1964 జేఏసి పిలుపు మేరకు ఎల్ఐసి శాటిలైట్ ఆఫీసులో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఏజెంట్ల సమస్యలపై ఎల్ఐసి డెలప్‌మెంట్‌కు ఆఫీసర్లు మద్దతు తెలిపారన్నారు.

## ప్రజా శ్రేయస్సు కొరకే గ్రామసభ

**పంచాయతీ పరిధిలో వాలంటీర్ల సమావేశం**

**బద్వేలు రూరల్, అక్టోబరు 08 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని చింతలచెరువు పంచాయతీ బయనపల్లె గ్రామ సచివాలయం నందు వాలంటీర్ల సమావేశం, ప్రజా శ్రేయస్సు కొరకే గ్రామసభలు నిర్వహించడం జరిగిందని సర్పంచ్ ఆరెళ్ళ పద్మావతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరెళ్ళ పద్మావతి, వైసీపీ నాయకులు వేణుగోపాల్, గాజులపల్లె కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ రవికుమార్ రెడ్డి, సెక్రటరి తిమ్మయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, వీధి లైట్లు, రోడ్లు మొదలగు వాటిపై చర్చించడం జరిగింది. జగనన్న ఇచ్చిన గృహ నిర్మాణాలు, లేఅవుట్లు, జగనన్న కాలనీల గురించి చర్చించారు. వీటిపై వాలంటీర్లు ఇచ్చిన సమాచారం మేరకు పలు సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా గ్రామాల అభివృద్ధి కొరకు వైఎస్సార్ సీపీ ముందుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రీన్ అంబాసిడర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధయ్యతో పాటు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**చెత్తా చెదారాన్ని తొలగింపు**

**బద్వేలు రూరల్, అక్టోబరు 08 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పుట్టాయపల్లె పంచాయతీ గొడుగునూరు, పుట్టాయపల్లె గ్రామాలలో రోడ్లపై చెత్తా చెదారాన్ని సర్పంచ్ ఆదేశాల మేరకు హరితహారులు తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా చెత్తా చెదారాన్ని తొలగించి డ్రైనేజీ పూడికలను హరితహారుల సహకారంతో తొలగించడం జరిగిందని, గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముఖ్యంగా జగన్‌మోహన్ రెడ్డి గ్రామాలలో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకు చెత్తా చెదారాన్ని తొలగించి దోమల నివారణ చర్యలు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందన్నారు. తద్వారా ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటారని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ఏఎన్ఎంల సహకారంతో ఇంటి వద్దనే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు, హరితహారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్‌గా లక్ష్మీనారాయణ

**బద్వేలు అర్బన్, అక్టోబరు 08 ప్రభాతవార్త :**



హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఛైర్ పర్సన్ ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు కడప జిల్లా ఎడ్యుకేషనల్ డైరెక్టర్‌గా మల్లేముల లక్ష్మీనారాయణను గుర్తించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మల్లేముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజనల్ డైరెక్టర్, ఎద్యుకేషన్ విభాగం సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు డేవిడ్ కుమార్, బద్వేలు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రవి హుస్సేన్ రెడ్డి, మహిళా ఛైర్ పర్సన్ కొరివి జగదీశ్వరి, కడప జిల్లా అధ్యక్షులు మహిళా విభాగం అంకిరెడ్డి మేరి, అప్పల్‌రెడ్డి సింధూజాకు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు తనపై నమ్మకంతో డైరెక్టర్‌గా నియమించినందున నా శక్తి వంచన మేరకు నా సేవలను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారికి అందించే విధంగా తాను కృషి చేస్తానన్నారు.

## టెన్నికాయిట్ టోర్నమెంటు ప్రారంభం

**క్రీడలు దేహదారుద్యానికి తొలిమెట్టు : పావుగొండ ఖలీల్**

**బి.కొత్తకోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



బి.కొత్తకోట రూరల్ మండలం పిటిఎం రోడ్డులో నిర్వహిస్తున్న డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్‌రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలను మాజీ ఎంపిపి ఖలీల్ ప్రారం భించారు. ఈ సందర్భంగా పావుగొండ ఖలీల్ మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. క్రీడలు వల్ల దేహదారుద్యం, ఆరోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. ఈ క్రీడల వల్ల ప్రాంతాల మద్య సన్నిహిత సంబంధాలు పెంచుతాయన్నారు. టోర్న మెంటులో పలు ప్రాంతాలకు చెందిన జట్టు పాల్గొన్నాయి. నిర్వాహకులు మంజునాథ్ మాట్లాడుతూ తమిళనాడు, కర్నాట, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. పోటీలు మూడురోజులు నిర్వహిస్తామన్నారు.

## మిట్స్ ప్రొపెసర్ జాతీయ స్థాయిలో ప్రతిభ

**కురబలకోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని అసిస్టెంట్ ప్రొపె సర్ బొంతల శ్రీకాంత్ జాతీయ స్థాయిలో ప్రతిభ కన పరచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. జాతీయస్థాయిలో ఎన్‌పిటిఈఎల్ మేనేజింగ్ సర్వీసెస్‌పై నిర్వహించిన అన్‌లైన్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 90శాతం మార్కులతో టాపర్‌గా నిలిచి ప్రతిభ కనపరచి నట్లు తెలిపారు. ఎన్‌పీటిఎల్, ఐఐటి మద్రాస్ వారు సర్టిఫికెట్స్ ను అందజేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరిచిన శ్రీకాంత్‌ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ నాదేళ్ళ కీర్తి, ప్రిన్సిపాల్ సి,యువరాజ్‌లు అభినందించారు.

## రైతు భరోసా కేంద్రాల వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం

**మైదుకూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



మైదుకూరు మండలంలో శివపురం రైతు భరోసా కేంద్రంలో రైతు భరో సా కేంద్రాలకు నియమించ నటువంటి వాలంటీర్లకు మండల వ్యవసాయాధికా రి పి. ప్రసన్న అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో రైతు భరోసా కేంద్రంలో అందించేటువంటి సేవలన్ని వివరించారు. రైతు భరోసా, పి.ఎం.కిసాన్ ఈక్రాప్ బుకింగ్, ఎరువుల అమ్మకాలు, కియోస్క్ ఆపరేషన్ మొదలైనవన్ని వివరించారు. కార్యక్రమంలో మండలంలోని రైతుభ రోసా కేంద్రాలకు నియమించిన వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీవారికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, అక్టోబరు 08 ప్రభాతవార్త :**



పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం దేవాదాయ శాఖ ఈవో మరియు ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకంతో పాటు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే సిద్ధవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ పూజారి వీరేశాచార్యులు మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు రమణ మరియు పలువురు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మసీదు ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

**వేంపల్లె, అక్టోబరు 08, ప్రభాతవార్త :**



వేంపల్లె మండలంలోని పక్కీరుపల్లెలో నూతన మసీదుకు సంబంధించి ప్రహరీ నిర్మాణ పనులను శనివారం ఎంపీటీసీ సభ్యుడు రహంతు ల్లాఖాన్ ప్రారంభించారు. మసీదుకు ప్రహరీ లేక ఎదురవు తున్న ఇబ్బందులను గతంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డిలకు ఎంపీటీసీ రహంతుల్లాఖాన్ వివరించారు. దీంతో మొదటి విడతలో రూ.20లక్షల నిధులను ఎంపీ మంజూరు చేయించారు. దీంతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనార్టి నాయకులు గుజిరి దర్బార్, మాజీ వార్డు మెంబరు ఖదీరుల్లా, మసీదు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మెగాస్టార్‌పై గరికపాటి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**పగడాల శివకుమార్**

**చిట్వేలి, అక్టోబరు 8 ప్రభాతవార్త**



మెగాస్టార్ చిరంజీవిపై ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలను చిరు అభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారని చిట్వేలి మండల చిరంజీవి యువత అధ్యక్షులు పగడాల శివకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. సామాన్య కుటుంబంలో జన్మించిన కొణిదెల శివశంకరవరప్రసాద్ సినీరంగ ప్రవేశం చేసి అంచలంచెలుగా ఎదుగుతూ రాజకీయ, సామాజిక సేవా లాంటి పలురంగాల్లో తద్దైనశైలిలో రాణిస్తూ పద్మభూషణ్ మెగాస్టార్‌గా ఎదిగిన తన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. కరోనా విపత్కర సమయంలో ప్రజలకు ఆయన అందించిన సేవలు అమోఘమని ప్రజల గుండెల్లో అభిమానాన్ని పొందిన మా నాయకుడు చిరంజీవి అని అట్టి నాయకుడిని 'సెల్ఫీల కోసం ఎగబడే మనిషి చిరంజీవి' అనడం గరికపాటి స్థాయికి తగదని, గరికపాటికి ఉన్న మంచిపేరు ప్రజల్లో మాయం అవుతుందని దీనిని గమనించి చిరంజీవికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఇకపై ఏ ఒక్కరూ చిరంజీవిని విమర్శిస్తే ఊరుకునేది లేదని పగడాల శివకుమార్ హెచ్చరించారు.

## విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : డాక్టర్ సృజన

**నందలూరు, అక్టోబరు 8 ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య అధికారిని డాక్టర్ సృజన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. లేబాక, నల్లతిమ్మాయపల్లె, పాటూరు సబ్‌సెంటర్లను తనిఖీ నిర్వహించి అక్కడ ఎఎన్ఎంలు, ఆశాల పనితీరుపై ఆరా తీశారు. ప్రస్తుతం కురుస్తున్నటువంటి వర్షాలకు దోమలు అధిక సంఖ్యలో ఉత్పత్తి అయి విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా సబ్‌సెంటర్లలో పనిచేస్తున్న ఎఎన్ఎంలకు, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ప్రస్తుత వారి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగే పనితీరులో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిచెట్టు లక్ష్మీ నరసింహస్వామికి పూజలు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రిచెట్టు క్రాస్ వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం అర్చకులు నారాయణ స్వామి ఆధ్వర్యంలో మూల విరాట్‌కు అభిషేకాలు, ప్రత్యక్ష పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు నిర్వహించినట్లయితే సకల దోషాలు, పాపాలు హరిస్తాయని ఆయన అన్నారు. ఆలయంలో మహిళలు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొ న్నారు.

